తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
04 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

జానపద కళల జాతర.. సిరిసిల్లలో ఫోక్ సంబరాలు!

- పాటలు, ఒగ్గు కథలతో హోరెత్తిన ప్రాంగణం
- 'కొమురం భీముడో' పాటతో అలరించిన నల్గొండ గద్దర్..
- 'ఆయా షేర్'తో ఉర్రూతలూగించిన కాసర్ల శ్యామ్
- జానపద కళలను ప్రజా సంస్కృతిగా ముందుకు తీసుకెళ్లాలి: విమలక్క
- కళాకారులకు అవసరమైన సహాయంపై సీఎం దృష్టికి తీసుకెళ్తా: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సిరిసిల్ల టౌన్, నవంబర్ 3 (జనంసాక్షి):
జానపద గీతాలు.. ఒగ్గు కథలు.. డప్పు చప్పుళ్లు.. కళాకారుల ఆటపాటలతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం మారుమోగింది. తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ జానపద కళా వైభవాన్ని చాటిచెప్పిన ఈ వేడుకలకు సిరిసిల్లతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ప్రముఖ జానపద గాయకుల ప్రదర్శనలు, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలతో సభా ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం
మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, ప్రముఖ గాయకులు నల్గొండ గద్దర్, కాసర్ల శ్యామ్ జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురా దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

పాటలతో హోరెత్తించిన గాయకులు
ప్రముఖ జానపద గాయకుడు నల్గొండ గద్దర్ తనదైన శైలిలో 'కొమురం భీముడో' పాటను ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఆయన గానానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. చప్పట్లు, కేరింతలతో సభా ప్రాంగణం మారుమోగింది. ప్రముఖ పాటల రచయిత, గాయకుడు కాసర్ల శ్యామ్ 'ది ప్యారడైజ్' సినిమాలోని 'ఆయా షేర్' పాటను వేదికపై ఆలపించి అభిమానులను ఉర్రూతలూగించారు. మరోవైపు బిగ్‌బాస్ ఫేమ్ రాము రాథోడ్ 'రాను బొంబాయికి రాను' పాటతో సందడి చేశారు. పాట పాడుతూ ఉత్సాహంగా నృత్యం చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఆకట్టుకున్న ఒగ్గు కథ ప్రదర్శన



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఒగ్గు కథ కళాకారులు తమ ప్రదర్శనతో సభికులను ఆకట్టుకున్నారు. డప్పు చప్పుళ్ల నడుమ సంప్రదాయబద్ధంగా ఒగ్గు కథను వినిపించి జానపద కళల వైభవాన్ని చాటిచెప్పారు. కళాకారుల ప్రదర్శనతో సభా ప్రాంగణంలో సందడి నెలకొంది.

జానపదమే ప్రజా సంస్కృతికి ప్రతిబింబం: విమలక్క
జానపద కళలను ప్రజా సంస్కృతిగా అభివృద్ధి చేసి, ప్రస్తుత సంస్కృతికి ప్రత్యామ్నాయంగా ముందుకు తీసుకెళ్లాలని అరుణోదయ కళాకారిణి విమలక్క పిలుపునిచ్చారు. జానపదాన్ని ఒక సాధనంగా మలుచుకొని సామ్రాజ్యవాద విష సంస్కృతిపై నిరంతరం గళమెత్తాలని ఆమె అన్నారు. ప్రజల సమస్యలు, వారి జీవన పోరాటాలు జానపద కళల్లో ప్రతిబింబించాలని, కళాకారులు తమ గళం ద్వారా ప్రజల ఆకాంక్షలను వినిపించాలని సూచించారు.

కళాకారులకు అండగా ఉంటాం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
జనపదం నుంచి జానపదం రూపుదిద్దుకొని, ప్రజా ఉద్యమాలకు వేదికగా ఎదిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. జానపద కళాకారులు తమకు అవసరమైన సహాయ సహకారాల గురించి చేసిన విజ్ఞప్తులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైన సహాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

జానపద కళలకు కొత్త ఊపిరి
తెలంగాణ నేల సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల జీవనశైలిని ప్రతిబింబించే జానపద కళలకు ప్రోత్సాహం కల్పించాల్సిన అవసరాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయి. కళాకారుల ప్రదర్శనలను వీక్షించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం జనసంద్రంగా మారింది. పాటలు, ఆటలు, సంప్రదాయ కళారూపాల నడుమ తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయని చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల నవంబర్ 3 (జనంసాక్షి)
మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్‌ఆఫీస్ వద్ద గల రైతు వేదికలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు 32,03,712 రూ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 26,87,000 చెక్కుల పంపిణీ చేశారు.ముత్యంపేట కొండగట్టులో హనుమాన్ మహిళ సమైక్య సంఘ భవనం ప్రారంభోత్సవం చేశారు.మల్యాల మండల కేంద్రంలోని బీసీ కాలనీలో 5 లక్షల రూపాయలతో డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు.ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీటీవో స్వాతి వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.





గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 03 (జనం సాక్షి) :
రేకుర్తి కి చెందిన మహమ్మద్ మున్న, మహమ్మద్ షారుక్ లు గత కొంతకాలంగా మహారాష్ట్ర లోని ఇతర రాష్ట్రాల నుండి గంజాయిని తక్కువ ధరకు కొని కరీంనగర్ తీసుకు వచ్చి, చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో గంజాయి సేవిస్తున్న విద్యార్థులకు, ఇతరులకు అమ్ముతూ అక్రమార్జన చేస్తున్నారు. ఇదే క్రమంలో 15 రోజుల క్రితం మహారాష్ట్రలోని నాగపూర్ కి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద కిలోకి 20,000 రూపాయల చొప్పున 2.200 కేజీ ల గంజాయి కొని, రేకుర్తికి తీసుకువచ్చి చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారుచేసి కిలో గంజాయికి 50,000 రూపాయల చొప్పున అమ్మడానికి సిద్ధం చేశారు. ఒక చేతి సంచిలో అట్టి 2.200 కే జీ ల గంజాయిని తీసుకొని రేకుర్తిలోని సమ్మక్క గద్దెల వద్ద కెనాల్ కాల్వ వెంబడి నడుచుకుంటూ వెళ్తుండగా, కొత్తపల్లి పోలీసులు ఎస్సై సాంబమూర్తి తన సిబ్బంది యుక్తంగా పెట్రోలింగ్ చేయుచుండగా, పోలీసులను చూసి ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. అనుమానం వచ్చి వారిని పట్టుకుని, విచారించగా సంచిలో ఉన్న రెండు కిలోల గంజాయిని పట్టుకున్నారు. తదుపరి పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి గంజాయి సెల్ ఫోన్లు సీజ్ చేసి, **వార్తా లోపలి పేజీలో**

సింగరేణిలో గైర్హాజరు కారణంగా తొలగింపునకు గురైన వారి కేసుల పునఃపరిశీలనకు దరఖాస్తుల ఆహ్వానం

సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ

రామగిరి జనంసాక్షి నవంబర్ 03:
సింగరేణి సంస్థలో 2023 నుంచి 2025 మధ్య కాలంలో విధులకు గైర్హాజరు కారణంగా తొలగించబడిన మాజీ ఉద్యోగుల కేసులను పునఃపరిశీలించాలని యాజమాన్యం నిర్ణయించింది. మళ్లీ ఉద్యోగంలోకి తీసుకునేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. 01.01.2023 నుంచి 31.12.2025 మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా తొలగించబడిన వారు దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. 01.04.2026 నాటికి 46 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలని పేర్కొంది. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కోల్ బెల్ట్ ప్రాంత ప్రజా ప్రతినిధులతో సమావేశం సందర్భంగా డిస్మిస్డ్ ఉద్యోగులకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరిన నేపథ్యంలో ఈ అంశాన్ని పరిశీలించాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో 2023 నుంచి 2025 మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా డిస్మిస్ అయిన ఉద్యోగులకు అవకాశం కల్పిస్తూ యాజమాన్యం మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇవీ అర్హతలు..తొలగించబడిన కాలానికి ముందున్న గత 05 క్యాలెండర్ సంవత్సరాలలో ఏదైనా 2 సంవత్సరాలలో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసి ఉండాలి. జనరల్ అసిస్టెంట్ ట్రైనీ (జఉ), కేటగిరీ-ఎ పోస్టులో పునఃనియామకం కోసం వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. అర్హత కలిగి, ఈ అవకాశాన్ని **వార్తా లోపలి పేజీలో**

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఎంకేఎఫ్ ట్రస్టు

రూ.50,000 ఆర్థిక సహాయం అందజేత



భీంగల్ నవంబర్ 3 జనం సాక్షి:భీంగల్ మండలం పురానీపేట్ గ్రామానికి చెందిన మగ్గిడి గణేష్ కుమార్తె హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, వారి కుటుంబానికి అండగా నిలుస్తూ ఎంకేఎఫ్ ట్రస్టు ద్వారా రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును కౌన్సిలర్ నీలాం రవి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంకేఎఫ్ ట్రస్టు ఫౌండర్ రవితేజ పటేల్, ట్రస్టు సభ్యులు మనీష్, కర్క అజయ్,కాశర్ల భార్గవ్,కర్నే నరేష్ పాల్గొన్నారు.కష్టకాలంలో ఆపన్నులకు అండగా నిలవడం, నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించడం, ఆపదలో ఉన్నవారికి చేతనైన సహాయం చేయడమే ఎంకేఎఫ్ ట్రస్టు ప్రధాన లక్ష్యం.సేవే లక్ష్యం... మానవత్వమే మార్గం...ఒకరి కష్టంలో తోడుగా నిలవడమే నిజమైన సేవ.

సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో స్టూడెంట్ కౌన్సిల్ నాయకుల ఎంపిక



ఆర్మూర్,నవంబర్3(జనంసాక్షి): ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో 2026--2027 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటిసారి స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ ఎన్నికల్లో వివిధ విభాగాలకు సంబంధించి విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల విద్యార్థి నాయకులుగా ఎన్నుకున్నారు.హెడ్ బాయ్ గా అచ్యుత్ .టి,డిప్యూటీ హెడ్ గర్ల్ ప్రస్తుతి.ఎస్,టెక్నికల్ హెడ్ డోరా వాలెన్సియా.బి,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ లీడర్ ఎం. శ్రీశాన్వి ఎన్నికైనారు.టీచర్ రిప్రజెంటేటివ్ గా తెలుగు ఉపాధ్యాయురాలు సుమలత పడాల వ్యవహరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి.ఇనాక్ పాల్ ,వైస్ ప్రిన్సిపాల్ సిసిలియా పాల్ మాట్లాడుతూ స్కూల్‌లో తొలిసారిగా నిర్వహించిన స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు విద్యార్థుల్లో నాయకత్వ సామర్థ్యం, ఆత్మవిశ్వాసం,బాధ్యతాయుతమైన ప్రవర్తన పెంపొందించుతాయన్నారు.ప్రజాస్వామ్య స్ఫూర్తికి స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు చక్కని వేదికగా నిలిచాయన్నారు.ఈ ఎన్నికలను విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రిన్సిపల్,ఉపాధ్యాయ బృందానికి,విజయం సాధించిన విద్యార్థులందరికీ పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు - మృత్యు కూడలి

ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్



గన్నేరువరం, నవంబర్ 3 (జనం సాక్షి):గన్నేరువరం మండలం గుండ్ల పల్లి ఎక్స్ రోడ్డు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతూ ప్రజల ప్రాణాలు బలితీసుకుంటోంది. రాజీవ్ రహదారిపై ఉన్న ఈ ప్రధాన కూడలి వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గన్నేరువరం నుండి హుస్నాబాద్, కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు, హైదరాబాద్ ప్రధాన రహదారిని దాటే క్రమంలో ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. భారీ లారీలు, ట్రక్కులు అతివేగంగా రావడంతో చిన్న వాహనదారులు, బైక్ లపై వెళ్లేవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో ఈ కూడలిలో అనేక ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని, మరిన్ని ప్రాణాలు పోకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొంటూ అప్రమత్తంగా ఉండాలి

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని, నవంబర్ 03,(జనంసాక్షి) : ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నశీదున రైతులు అప్రమత్తంగా ఉండాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి పూర్ణ చందర్ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించగా, ఎంపీడీవో శ్రీజా రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కుదుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ఎల్‌నినో ప్రభావం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులకు అవసరమైన సూచనలు, వ్యవసాయ సలహాలు అందించాలని కోరారు.వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ రైతులకు తగిన సూచనలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పశువులకు తాగు నీటి సమస్య రాకుండా చెరువులు, కుంటల్లో నీరు ఉండేలా చూడాలని సర్పంచులకు సూచించారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనేక గ్రామాల్లో గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తీవ్ర ఆగ్రహం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 జనం సాక్షి:కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మేడిగడ్డ బ్యారేజీని ప్రత్యక్షంగా సందర్శించి అక్కడి పరిస్థితులను, నీటి లభ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును 'కూలేశ్వరం' అంటూ దుష్ప్రచారం చేసి ప్రజల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఉన్నప్పటికీ రైతులకు నీరు అందించడంలో ఎందుకు విఫలమవుతోందని ప్రశ్నించారు. ప్రాజెక్టుపై నాడు చేసిన ఆరోపణలకు, నేటి పరిస్థితులకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఒకవైపు ప్రజలను నీటి వృథా చేయవద్దంటూ హెచ్చరిస్తూ, మరోవైపు రైతులకు సాగునీరు అందించకుండా పంటలు వేయడం మీ కర్మ అంటూ మాట్లాడటం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు.తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందించాల్సిన బాధ్యతను విస్మరించి, ఇతర ప్రాంతాల ప్రయోజనాల కోసం తెలంగాణ నీటి హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రాధాన్యత కావాలని స్పష్టం చేశారు.మేడిగడ్డ వద్ద అందుబాటులో ఉన్న నీటిని సాంకేతిక నిపుణుల సూచనలు, బ్యారేజీ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలించి, సాధ్యమైన వెంటనే పంపులు ప్రారంభించి రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని బిగాల గణేష్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నికల సమయంలో చేసిన ఆరోపణలు, ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని, తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు సాగునీరు అందించకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని గణేష్ బిగాల హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి , సిర్ప రాజు,ప్రభాకర్ రెడ్డి,సత్యప్రకాశ్,సుజిత్ సింగ్,దండు శేఖర్, జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల వాస్తవ పరిస్థితులను గుర్తించి సీసీఐ నిబంధనలను సడలించాలి

పత్తికి క్వింటాలుకు రూ.15 వేల మద్దతు ధర చెల్లించాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి డిమాండ్



జమ్మికుంట,నవంబర్ 3 (జనం సాక్షి):రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో ఈ సంవత్సరం పత్తి పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందని సాధారణంగా ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్ల పత్తి దిగుబడి రావాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 3 నుంచి 5 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తోందని, క్వింటాల్కు 15000 మద్దతులను ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం రోజున పత్తి మార్కెట్ యార్డును సందర్శించారు.అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వ విధానాలు మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయని విమర్శించారు.సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) 8 నుంచి 12 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించడం రైతాంగాన్ని మోసం చేయడమేనని అన్నారు. పంట దిగుబడి తగ్గి పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితుల్లో తేమ శాతం నిబంధనల పేరుతో రైతుల పత్తిని కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే సీసీఐ కొనుగోలు నిబంధనలను సడలించి 15 శాతం వరకు తేమ ఉన్న పత్తి ఉత్పత్తులను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం అమలులో ఉన్న పత్తి కనీస మద్దతు ధర రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో రైతులకు పెట్టుబడులపై తగిన ఆదాయం లభించడం లేదన్నారు. అందువల్ల పత్తికి క్వింటాలుకు రూ.15,000 కనీస మద్దతు ధర ప్రకటించి, ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభమైనప్పటికీ నేటి వరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒక్క క్వింటా పత్తిని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సీసీఐ వెంటనే కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి, రైతుల నుంచి ఎలాంటి షరతులు, ఇబ్బందులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని కోరారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడం వల్ల విదేశాల నుంచి తక్కువ ధరకు పత్తి దిగుమతి అవుతోందని, దీంతో దేశీయంగా పత్తి పండిస్తున్న రైతులకు సరైన ధర లభించడం లేదని పేర్కొన్నారు. దేశీయ పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలంటే దిగుమతి సుంకాలను తిరిగి విధించడంతో పాటు అవసరమైన మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న బీజేపీ ప్రభుత్వ ద్వంద్వ నీతిని గ్రామగ్రామాన రైతాంగం ఐక్యంగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతుల వాస్తవ పరిస్థితులను గుర్తించి సీసీఐ నిబంధనలను సడలించాలని, 15 శాతం తేమ వరకు పత్తిని కొనుగోలు చేయాలని, క్వింటాలుకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలని, పత్తి దిగుమతి సుంకాన్ని తిరిగి విధించాలని, కప్పాస్ కిసాన్ యాప్‌ను రద్దు చేయాలని వర్ణ వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు తెలంగాణ రైతాంగం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు, మండల అధ్యక్ష కార్యదర్శులు కాయిత లింగారెడ్డి,శీలం అశోక్, జిల్లా కమిటీ సభ్యులు తిప్పర బోయిన శ్రీకాంత్, కెవిపిఎస్ ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడి,నీటి పొదుపు, యాంత్రీకరణ పథకాలపై రైతులకు అవగాహన



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జనంసాక్షి)ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామంలో మండల స్థాయి అధికారులు రైతులకు పంట మార్పిడి,నీటి పొదుపు, యాంత్రీకరణ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.వాతావరణ మార్పులు,ఎల్‌నినో ప్రభావం వల్ల పంటలపై కలిగే నష్టాలను తగ్గించి, రైతులు మెరుగైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలనే లక్ష్యంతో చంద్రగిరి గ్రామంలో సర్పంచ్ ముత్త సంజన మహేష్ అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించగా తాహసిల్దార్ జయంత్,ఎంపీడీవో కీర్తన ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ జయంత్ కుమార్,ఎంపీడీవో కీర్తనలు మాట్లాడుతూ ఇంకుడు గుంతలు,ఫామ్ పాండ్స్, ఇతర నీటి నిల్వ గుంతల ప్రాముఖ్యతను వివరించారు. వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకేలా వివిధ పద్ధతులు పాటించాలని, నీటిని పొదుపుగా వినియో గించుకోవాలని సూచించారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విధంగా పంటలు సాగు చేయాలని,వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, పంట మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని,నీటి వనరులను సంరక్షించుకోవడంతో పాటు ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్, బోర్‌వెల్ రీఛార్జ్ వంటి పద్ధతుల ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలి. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలన్నారు. అధికారులు సూచించిన పద్ధతులను పాటిస్తూ వ్యవసాయంలో నష్టాలను తగ్గించుకుని మంచి దిగుబడులు సాధించాలని రైతులకు సూచిం చారు.ఎన్‌పీడీసీఎల్ ఏఈ విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ సమస్యలకు పరిష్కార మార్గాల గురించి వివరిం చారు.వ్యవసాయ శాఖ ఏఈఓ పంట మార్పిడి,అంతర పంటల సాగు విధా నాలు, రైతులకు ఉపయోగపడే వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈర్నాల రాజు,జీపీవో మల్లీ శ్వరి,వార్డ్ సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ క్యాంపస్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

క్షేత్రస్థాయిలో పనుల ప్రగతిని పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 03 జనం సాక్షి: జక్రాన్పల్లి మండలం కలిగోట్ లో నూతనంగా నెలకొల్పుతున్న జవహర్ నవోదయ విద్యాలయ కొత్త క్యాంపస్ భవన నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. జే.వీ.ఎన్ నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వసతులను నిశితంగా పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో వేగంగా జరిపించాలని, విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పనులు చేపట్టే సందర్భంగా ఏవైనా ఆటంకాలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. అటవీ శాఖతో పాటు ఇతర అన్ని రకాల అనుమతులు తీసుకున్నామని, ఎలాంటి సమస్యలు లేవని సంబంధిత అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ విద్యా సంస్థను ఏర్పాటు చేస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని నిర్దేశిత గడువు లోపు పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం నిర్మించనున్న భవన సదుపాయాల బ్లూప్రింట్ ను పరిశీలించారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, మొరం నిల్వలకు నిబంధనల మేరకు వెంటదివెంట అనుమతులు మంజూరు చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ నీటి వసతి, రోడ్లు, విద్యుత్ వంటి అన్ని వసతులు సకాలంలో అందుబాటులోకి రావాలని, విద్యార్థులు భద్రతకు ప్రాధాన్యత ఉండేలా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కనీసం రెండుమూడు వారాలకు ఒక పర్యాయం అయినా క్షేత్రస్థాయి సందర్శన జరుపుతూ, నిర్మాణ పనుల ప్రగతి గురించి తనకు నివేదించాలని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియకు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే 7వ తేదీ నుంచి విధుల బంద్



సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ హెచ్చరిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జనం సాక్షి)కామారెడ్డి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన పారిశు ద్ధ్య కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికులు పలుమార్లు ధర్నాలు, నిరసనలు చేపట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ప్రకారం పారిశుద్ధ్య విభాగంలో 271 మంది కార్మికులు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 220 మంది మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. పట్టణం విస్తరిస్తున్నప్పటికీ అదనపు కార్మికులను నియమించకపోవడంతో ఉన్నవారిపై పనిభారం పెరుగుతోందన్నారు. మృతి చెందిన, 60 ఏళ్లు నిండిన సుమారు 40 మంది కార్మికుల కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే అనారోగ్య, కుటుంబ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కార్మికులకు బదిలీ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పారిశుద్ధ్య పనులకు అవసరమైన ట్రాక్టర్లు, ఆటోలు, పనిముట్లు సక్రమంగా లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పండుగలు, ఆదివారాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో అదనపు విధులు చేయించుకుంటూ, విధులకు హాజరైనప్పటికీ గైర్హాజరుగా నమోదు చేయడం అన్యాయమన్నారు. కార్మికులకు అందాల్సిన దుస్తులు, సబ్బులు, నూనెలు కూడా ఇప్పటివరకు పంపిణీ చేయలేదని విమర్శించారు.గతంలో కార్మికులు విధులు బహిష్కరించి నిరసన తెలిపిన సమయంలో అడిషనల్ కలెక్టర్ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. చైర్మన్, కమిషనర్, పాలకవర్గ సభ్యులు కార్మికుల సమస్యలపై తక్షణమే స్పందించాలని కోరారు. లేనిపక్షంలో ఈ నెల 7వ తేదీ నుంచి విధులు బంద్ చేసి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు, కార్యదర్శి మహబూబ్, నాయకులు దీవెన, శివరాజ, మధు, ముత్యం, విజయ్, సులోచన, లక్ష్మి, ఎర్రోళ్ల నరసవ్వ, సావిత్రి తదితర పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావంపై అవగాహన సదస్సు



పిట్లం నవంబర్ 03(జనం సాక్షి)పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు జిపిఓ, పంచాయతీ కార్యదర్శులతో ఎల్ నినో ప్రభావంపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ మహేందర్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, భూగర్భ జలాలు తగ్గే ప్రమాదం ఉన్నందున నీటిని పొదుపుగా వాడుకోవడం, విద్యుత్తు వృధాను అరికట్టడంపై, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ఎక్కువ నీరు అవసరమయ్యే వరి, మొక్కజొన్న లాంటి పంటలకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టోల్ ఫ్రీ నెంబర్లతో కూడిన జూట్ బ్యాగుల పంపిణీ



కమ్మర్పల్లి నవంబర్ 03(జనంసాక్షి)టోల్ ఫ్రీ నెంబర్లతో కూడిన జూట్ బ్యాగులను ఐసిడిఎస్ సిడిపిఓ జ్ఞానేశ్వరి, సూపర్వైజర్ అరుణ కుమారి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, హెచ్ఎం గంగాధర్ గ్రామ సర్పంచ్ గంగ జామున మహేష్ విద్యార్థులకు అందజేశారు.మంగళవారం రోజున మండలంలోని బషీరాబాద్ గ్రామంలో మహిళా,శిశు,దివ్యాంగుల,వృద్ధుల,ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా భీంగల్ ప్రాజెక్ట్ పరిధిలోని బషీరాబాద్ ఉన్నత పాఠశాలలో బాలికలకు టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన జూట్ బ్యాగులు పంపిణీ చేశారు.బాలికల పట్ల వివక్షను తొలగించడం, విద్యా,ఆరోగ్యం ,భద్రతతో పటు సమాన అవకాశాలు కల్పించాలని బాలికల పట్ల సమానత్వ భావనను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, ఉపాధ్యాయ బృందం జిల్లా సాధికారత కేంద్రం సిబ్బంది సౌమ్య, పుష్ప,కవిత అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘ భవనానికి భూమి పూజ చేసిన ఎంపీడీవో



భీంగల్ నవంబర్ 3 జనం సాక్షి:భీమ్ గల్ మండలం దేవక్కపేట గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న గ్రామ సంఘం మహిళా వి ఓ నూతన భవన నిర్మాణానికి ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ భూమి పూజ చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా భావించి చేపడుతున్న గ్రామ సంఘ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని పాలకవర్గాన్ని కోరారు.ఈ భవనానికి స్వచ్ఛభారత్ నిధులతో 1.50 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరు ఇస్తామని తెలిపారు.మహిళలు ఆర్థిక అభివృద్ధి తోపాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంకుడు గుంతల నిర్మాణము లో ప్రధాన భూమిక వహించాలని తెలిపినారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొత్తగా గురుకి మంజూరు కాగా మంజూరు పత్రాలు అందజేయ డం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజ అజయ్, ఉప సర్పంచ్ ఏపీవో జీ నర్సయ్య ,సీసీ ఐకెపి రఘు ,టీ ఏ గణేష్ పంచాయతీ కార్యదర్శి అజయ్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ సంఘం మహిళలు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బియ్యం వ్యాపార దుకాణాల్లో అధికారుల తనిఖీలు

అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3(జనం సాక్షి)కామారెడ్డి పట్టణంలో బియ్యం ధరల పెరుగుదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ధరల పర్యవేక్షణ కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారులతో కలిసి పట్టణంలోని పలు హోల్‌సేల్, రిటైల్ బియ్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా బియ్యం ప్యాకెట్లపై తయారీదారు చిరునామా, వినియోగదారుల సేవా కేంద్రం ఫోన్ నంబర్ ముద్రించకపోవడాన్ని గుర్తించి, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి రెండు వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేశారు. ఇందులో సుభాష్ రోడ్డులోని జై సంతోషిమాత కిరాణా, జేపీఎన్ రోడ్డులోని లక్ష్మీ సాయి కిరాణా దుకాణాలు ఉన్నాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ మాట్లాడుతూ వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధరలకు మించి బియ్యం విక్రయించరాదని స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సిరికొండ గ్రామంలో దూడల్లో నట్టల నివారణ మందుల పంపిణీ



కథలాపూర్ నవంబర్ 3 (జనం సాక్షి)కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఈరోజు పశువైద్య శాఖ ఆధ్వర్యంలో దూడల్లో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా దూడలకు నట్టల నివారణ మందులు అందించి, వాటి ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. దూడల్లో నట్టల నివారణ వల్ల జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు, ఆరోగ్యకరమైన ఎదుగుదల మరియు పశు సంపద అభివృద్ధికి దోహదపడుతుందని పశువైద్య అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో సిరికొండ గ్రామ సర్పంచ్ ముదం రవి, పశువైద్యాధికారి డాక్టర్ హిమజ, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రాజ్‌కుమార్, సిబ్బంది జమున, రసూల్ పాల్గొన్నారు.

కథలాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



కథలాపూర్ నవంబర్ 3 (జనం సాక్షి) కథలాపూర్ మండల కేంద్రం లోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి వారిచే ఉచిత కంటి పరీక్ష నిర్వహించడం జరిగింది. డాక్టర్ ప్రభాకర్ చే 49 మందికి పరీక్షలు నిర్వహించగా 25 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి ఐ హాస్పిటల్ తీసుకువెళ్లడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జవిడి ప్రతాపరెడ్డి ట్రెజరీ పుడుటకు సంతోష్ రెడ్డి. లయన్ సభ్యులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి పూండ్ర జనార్దన్ రెడ్డి రిక్కల సంజీవరెడ్డి ఎల్లాల ప్రతాప్ రెడ్డి ముస్కు శ్రీనివాస్ రెడ్డి దాసరి రాంగోపాల్ కొమ్ముల కిషన్ రెడ్డి మేడిపల్లి రాజారెడ్డి అరిసెల రాజు పాల్గొనడం జరిగింది.

తెలంగాణ వైతాళికుడు డాక్టర్ దాశరధి కృష్ణమాచార్య

బ్యారక్ నెంబర్ 18నీ సందర్శించిన జడ్పిహెచ్ఎస్ సారంగపూర్ విద్యార్థులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 జనం సాక్షి:తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మహాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా గళమెత్తి కఠిన శిక్ష అనుభవించిన చారిత్రక నిజామాబాద్ జైలును సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు నవంబర్ 3, మంగళవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ కవి అంటే కేవలం కలంబట్టి ప్రజలు చేయడమే కాదు, ప్రజల కష్టాలు తీర్చడానికి ఉద్యమం కూడా చేయగలడని నిరూపించిన వ్యక్తి డాక్టర్ దాశరథి అని తెలిపారు. మరో ఉపాధ్యాయులు డాక్టర్ సుంకర గంగాధర్ డాక్టర్ దాశరథి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.ఈ విద్యా యాత్రలో భాగంగా జైలు గదుల్లో దాశరథి పడిన యాతనలను, నిర్బంధంలోనూ ఆయన కలం నుండి జాలువారిన విప్లవ కవితా ధారలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" మరియు "ఓరీ నిజాము పిశాచమా నిలుబోలిన రాజు లేడెన్నడేని..." వంటి దాశరథి అమర కవితా పాదాలను స్మరించుకుంటూ విద్యార్థులు ఆ చారిత్రక ప్రదేశం లో స్ఫూర్తిని పొందా రు. ఈ సందర్భంగా దాశరథి రాసిన పద్యాలను కవితలను విద్యార్థులు ఉపాధ్యాయులు పఠించారు. ఈ యాత్ర ద్వారా తెలంగాణ అస్తిత్వం, స్వాతంత్ర్య పోరాటంలో కవులు అందించిన త్యాగాల విలువ నేటి తరానికి ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు ఈ విద్యాయాత్ర దోహదపడుతుందని, దాశరథి కృష్ణమాచార్య జీవిత చరిత్రను, త్యాగాన్ని విద్యార్థుల ప్రత్యక్ష అనుభూతిలోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఘనపురం దేవేందర్, డాక్టర్ సుంకరి గంగాధర్, కడారి లలిత, నిర్మల పాఠశాల పదవ తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా వేడుకల్లో కామారెడ్డి బృందం

19 మంది సభ్యుల బృందానికి అరుదైన అవకాశం

అభినందించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జనం సాక్షి)గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్‌లో నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో కామారెడ్డి జిల్లాకు చెందిన 19 మంది సభ్యుల బృందం పాల్గొని తిరిగి వచ్చింది. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్‌లో పాల్గొనడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం బృంద సభ్యులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ అనుభవాలను పంచుకున్నారు. జాతీయ ఐక్యత, దేశభక్తి, సమగ్రతను చాటిచెప్పే ఇలాంటి కార్యక్రమాల్లో జిల్లా ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, రైతులు పాల్గొనడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ సమైక్యత కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. యువత ఇలాంటి జాతీయ స్థాయి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా దేశ ఐక్యత, సాంస్కృతిక వైవిధ్యంపై అవగాహన పెరుగుతుందని అన్నారు.19 మంది సభ్యుల బృందానికి నోడల్ అధికారిగా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. కృష్ణ గౌడ్ వ్యవహరించారు. గుజరాత్‌లో జరిగిన పరేడ్‌లో పాల్గొనడం తమకు మధురమైన అనుభూతినిచ్చిందని బృంద సభ్యులు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బృంద సభ్యులు నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి, ఎస్. సంతోష్, నితిన్ గౌడ్, రోహిత్, ప్రభాస్, సాధన, రజిత, సూరజ్, లక్ష్మి, దీప, రాధ, సుబ్బారావు, నరేందర్, లింగారెడ్డి, రాంగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇచ్చి 40 రోజులైనా ముగ్గులు పోయారా

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి



కమాన్ పూర్, నవంబర్ 03, (జనంసాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు సూచించారు. కమాన్ పూర్ మండలంలో 368 ఇండ్లు మంజూరు కాగా 143 ఇండ్లు వివిధ కారణాల వల్ల క్యాన్సల్ అయ్యాయని, అవి పోను 225 ఇల్లు నికరంగా మంజూరు కాగా 155 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలో ఉండగా ఇంకా 82 ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గ పోయాల్సి ఉందని అధికారులు మండల సమావేశంలో తెలుపగా.. ఒక్క కమాన్ పూర్ మండల కేంద్రంలోనే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇచ్చి 40 రోజులైనా.. 45 ఇండ్ల నిర్మాణం చేపట్టక పోవడం సరికాదని అధికారుల తీరుపై సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. అందులో అర్హులైన వారికి వెంటనే ముగ్గులు పోసి వారి సొంత ఇంటి కలను సహకారం చేయాలని అధికారులను కోరారు. ప్రతిగా స్పందించిన ఎంపీడీవో ప్రియాంక మాట్లాడుతూ.. ఎల్ త్రీ లో ఉన్న ఇళ్లను ఎల్ వన్ కు తీసుకువచ్చి ఇండ్లను మంజూరు చేయడంతో రాష్ట్రస్థాయిలోనే సదరు ఇళ్లకు అధికారులు తాత్కాలికంగా బ్రేక్ వేశారని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి సైతం తీసుకువెళ్లినట్లు ఎంపీడీవో తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ లో మండల ప్రత్యేక అధికారి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశానికి పలు శాఖల మండల అధికారుల హాజరు కాకపోవడం సరికాదని, సమావేశాలకి హాజరుకాని అధికారులు ప్రజలకు సేవ ఏం చేస్తారని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు ప్రశ్నించారు. వచ్చే మండల సమావేశంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు కోట్లాది రూపాయలను అభివృద్ధి సంక్షేమం కోసం మంజూరు చేస్తున్నారని, మంత్రి ఆశయాల కనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే వేసవి కాలంలో ఏలినో ప్రభావం వల్ల నీటి కొరత వచ్చే ప్రమాదం ఉందని, లీకేజీ లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి వృధాను అరికట్టాలని అధికారులకు తెలిపారు. అవసరమైతే నీటిని వృధా చేసే వారిపై జరిమానా విధించేలా గ్రామపంచాయతీలో తీర్మానాలు సైతం చేయాలని సూచించారు. అలాగే ఈ సమావేశంలో విద్యుత్ మిషన్, భగీరథ, విద్య, వైద్యం, ఐకెపి, వ్యవసాయం, మాతా శిశు సంక్షేమం, రెవెన్యూ, పంచాయతీ రాజ్ తదితర శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో సాదినేని ప్రియాంక, తాసిల్దార్ ముస్తాల ప్రవంతి, మండలంలోని పలు జిపిల సర్పంచ్ లు రంగు సత్యనారాయణ, షీలారపు మల్లయ్య, జంగిలి పోచాలు, గుమ్మడి శ్రీనివాస్, బొంగోని సదయ్య, పొనగంటి కుమార్, బంగారు కళ్యాణి మహేష్ తో పాటు పలు శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చికోడు గ్రామంలో సాగుభూమి సంరక్షణ కార్యక్రమంలో రైతులకి అవగాహన

ముస్తాబాద్ నవంబర్ 03 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలంలోని చీకోడు గ్రామ రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం..రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం లోటు, భూగర్భ జలాలు సాగునీటి లభ్యతపై నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో రైతులు యాసంగి పంటల సాగుపై ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి అని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటల సాగుపై పునరాలోచన చేయాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడులు పెట్టి నష్టపోయే ప్రమాదాన్ని తగ్గించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు స్వల్పకాలిక పంటల సూచించారు.వర్షపాతం, భూగర్భ జలాలు, ప్రాజెక్టులు మరియు చెరువుల్లో నీటి నిల్వలను పరిగణనలోకి తీసుకొని పంటల ఎంపిక చేసుకోవాలని, రైతులు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుడదని సూచించారు.రైతులు ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ మండల స్పెషల్ ఆఫీసర్ నిర్మల, ఎంపిడిఓ లచ్చాలు, తహసిల్దార్ అబ్దుల్ ఫారూఖ్, ఆత్మ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనూష , ఎంపీ ఓ అబ్దుల్ వాజిద్, ఎఈ, మిషన్ భగీరథ, ఏపీవో, గ్రామ సర్పంచ్ బొమ్మనా ఆంజనేయులు, ఆత్మ డైరెక్టర్ కొండల్ రెడ్డి, డైరెక్టర్ ప్రశాంత్, ఉప సర్పంచ్ రంజిత్, వార్డు సభ్యులు, ఏఈఓ నరేష్, కార్యదర్శి భరత్ రైతులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ బిజెపి

ముస్తాబాద్ నవంబర్ 03(జనం సాక్షి) రాత్రి కురిసిన అకాల వర్షానికి ముస్తాబాద్ మండలం పోత్గల్ మరియు ముస్తాబాద్ గ్రామల్లో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ నందు పూర్తిగా తడిసిన ధాన్యం బోరుమన్న రైతులు. తడిసిన ధాన్యాన్ని చూపుతూ కాంట మొదలు పెట్టాలని లేనిచే తడిసిన ధాన్యం మొలకెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ పేరుకే ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభం కొనుగోలు లో జాప్యం ఇప్పటివరకు కొనుగోలు ధాన్య సేకరణ చేయడం లేదని రైతుల వద్ద నుంచి వెంటనే తడిసిన ధాన్యాన్ని బేషరతుగా తాలు పోలు పేరుతో అధిక దోపిడీ చేయకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యాచార్ పేరుతో షరతులు విధించకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చెయ్యాలని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యం లో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కోశాధికారి జిల్లెళ్ల మల్లేశం, శ్రీనివాస్ రావు ఉపసర్పంచ్ కోలకృష్ణ మండల ఉపాధ్యక్షుడు చీకోటి మహేష్ , ధీటి సత్తయ్య, మార్గాల వేణుగోపాల్, పూనమ్ అనిల్, యాదగిరి, శ్యామ్,నాంపల్లి కనకయ్య ఆది రమేష్ దారవేణి రాజు కేసుగాని ఆకాష్, దిల్ కా రాజ్ రైతులు వంగపెల్లి బాలయ్య,ఈర్ల పరుశురాములు పెంటం దుర్గయ్య ,మాచర్ల రాజలింగం,గాలిగాని దుర్గయ్య,జంగ ఆశయ,జంగ కూశయ్య ,జిల్లెల్ల కనకవ్వ కొప్పు సుధాకర్ రైతులు పాల్గొన్నారు



రైతులు కంటనీరు పెట్టకుండా చూడాలి

రైతు అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలి.. ఇల్లంతకుంట ఏఎంసీ నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హితవు


ఇల్లంతకుంట, నవంబర్ 3 (జనంసాక్షి): రైతులు కంటనీరు పెట్టకుండా, వారి అభివృద్ధి, సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాల్సిన బాధ్యత వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంపై ఉందని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్‌పర్సన్‌గా అంతగిరి సాహిత్య వినయ్ కుమార్, వైస్ చైర్మన్‌గా గుండ్రెడ్డి భరత్ రెడ్డి, డైరెక్టర్లుగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని, ఇల్లంతకుంట మార్కెట్ కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు, గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు మార్కెట్ యార్డులో గోదాములు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలన్నారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంకాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో రూ.లక్ష వరకు రుణమాఫీ చేయగా, తమ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు అప్పగించామని, రైతులకు సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

శిక్షణ తరగతులు నిర్వహించిన టీజీఎస్ఆర్టీసీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 జనం సాక్షి:టీజీఎస్ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ పరిధిలోని డ్రైవర్లకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించేందుకు మంగళవారం నిజామాబాద్ రీజియన్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక శిక్షణతో పాటు ఇంధనం పొదుపు పై కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 34 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ పి. జ్యోతి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించగా, ముఖ్య అతిథిగా బోధన్కు చెందిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్. శ్రీనివాస్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వేగ నియంత్రణ, రహదారి సంకేతాలను గమనించడం, వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండటం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే విధి నిర్వహణలో క్రమశిక్షణ, సహనం, సమయపాలన పాటిస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రతే టీజీఎస్ఆర్టీసీ ప్రధాన ధ్యేయమని, డ్రైవర్లు నిరంతరం శిక్షణ తరగతుల్లో పాల్గొంటూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.



మద్యం మత్తులో డ్రైవింగ్ ఇద్దరికి ఏడు రోజుల జైలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 03 జనం సాక్షి: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి న్యాయస్థానం ఏడు రోజుల చొప్పున సాధారణ జైలు శిక్ష విధించింది. నిజామాబాద్ ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులు శివరాత్రి హన్మాండ్లు, మల్లెపూల ప్రశాంత్‌లను పోలీసులు మంగళవారం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసులను పరిశీలించిన న్యాయస్థానం ఒక్కొక్కరికి ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది.మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు ఈ సందర్భంగా ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమూల్యమైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఐదవ టౌన్ ఎస్ ఎహ్ ఓ హెచ్చరించారు. ప్రజల ప్రాణాల రక్షణ, రహదారి భద్రతే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

ఆకుల రామ సాయి విద్యారంగంలో అద్భుత ప్రతిభ



కమ్మర్పల్లి నవంబర్ 01(జనంసాక్షి)మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన ఆకుల రామ సాయి టీఎస్ సెట్ లో రాష్ట్ర ప్రథమ స్థానం యుజిసి నెట్ లో 99.44% జే ఆర్ ఎఫ్ సాధన తో అద్భుత ప్రతిభ కనబరుస్తూ విద్యారంగంలో విజయాలు సాధించరని మంగళవారం రోజున సర్పంచ్ ఏనుగందుల శైలెందేర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శైలెందేర్ మాట్లాడుతూ సాధారణ వ్యవసాయ కుటుంబం కి చెందిన ఆకుల లక్ష్మి రాజేశ్వర్ దంపతుల కుమారుడైన రామ సాయి ప్రాథమిక విద్య అనంతరం తెలంగాణ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డిలో బిఎస్సి ఫారె స్టీ పూర్తి చేసి పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ నిర్వహించిన ఆల్ ఇండియా ఎంట్రన్స్ లో ర్యాంక్స్ సాధించి అక్కడే ఎంఎస్సి ఏకాలజీ అండ్ ఎన్విరాన్మెంట్ల్ సైన్స్ పూర్తి చేశాడు.ప్రస్తుతం జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ జె ఆర్ ఎఫ్ తో పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో పిహెచ్డి చేస్తున్నాడు.విద్యార్థులు ఆకు లు రామసాయి ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడ్డలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, పంచాయతీ కార్యదర్శి సౌందర్య మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్,గ్రామ శాఖ అధ్యక్షులు మారుపాక నరేష్ వార్డ్ సభ్యులు విభూది అనిల్,అవారి సురేష్, దాసరి రాకేష్,బైరగోని అజయ్ గౌడ్, నాయకులు సాదుల్లా, శేఖర్,నిఖిల్, సోను, అజయ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పిట్లం నవంబర్ 03(జనం సాక్షి)పిట్లం మండల పరిధిలోనే గోడ్మేగావ్ గ్రామంలో గోడ్మేగావ్ నుండి కంబాపూర్ వెళ్లే దారి పై సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ పట్లల్లో శృతిక సాయినాథ్ రెడ్డి మంగళవారం రోజున భూమి పూజ చేసి పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అని అన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను నివారించేందుకు పరిష్కరిస్తామన్నారు. రోడ్డు పనుల్లో నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆయా కాంట్రాక్టర్ కి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతల సాయి రెడ్డి, ఉపసర్పంచ్ దూదేకుల సలీం, పిట్లం సర్పంచ్ శేఖర్, మండల సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శేఖర్, వార్డు సభ్యులు, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



సిరికొండ , నవంబర్ 03 (జనం సాక్షి):మండలంలోని సత్య శోధక్ పాఠశాలకు చెందిన నర్మల స్నితిక రెడ్డి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రావుల్ల నర్సయ్య తెలిపారు. రాష్ట్ర స్థాయి (ఎస్ జీ ఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 04 నుండి 06 వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రాంగణం (గర్ల్స్ ఎడ్యుకేషనల్ హబ్)లో నిర్వహించే 70వ స్కూల్ గేమ్స్ (అండర్-19) సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ .....విద్యార్థులు ఆటల పైన ఆసక్తిని పెంచుకోవాలని, రాష్ట్రస్థాయి పోటీలలోనూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాణించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అనికేత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట కాంగ్రెస్ మండల కార్యవర్గంలో నియామకాలు

ఉపాధ్యక్షుడిగా శివంది శ్రీనివాస్.. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చాత్రబోయిన బాలయ్య



గంభీరావుపేట, నవంబర్ 3, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలోని ఖాళీగా ఉన్న పదవులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆదేశాల మేరకు భర్తీ చేశారు.ముస్తఫానగర్‌కు చెందిన శివంది శ్రీనివాస్‌ను మండల ఉపాధ్యక్షుడిగా, నర్మాల గ్రామానికి చెందిన చాత్రబోయిన బాలయ్యను ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. ఈ నియామ కాలు తక్షణమే అమల్లోకి వస్తాయని, నూతనంగా నియమితులైన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు సూచించారు.

బియ్యం అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



సిరికొండ, నవంబర్ 3 జనం సాక్షి:నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు రైస్ మిల్లర్లు, కిరాణా షాపుల వ్యాపారులతో తహసీల్దార్ రవీందర్ రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల బియ్యం విక్రయ ధరలను నిర్ణయించి, వాటిని తప్పనిసరిగా అమలు చేయాలని వ్యాపారులకు సూచించారు.బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్ (తెలంగాణ సోనా) కిలో రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకం బియ్యం కిలో రూ.79 చొప్పున విక్రయించాలని తహసీల్దార్ స్పష్టం చేశారు. నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులకు నిర్ణీత ధరలకే బియ్యం అందించాలని, ధరల విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వ్యాపారులకు సూచించారు.

టీఎంయూ రాష్ట్ర అధ్యక్షులు థామస్ రెడ్డికి సన్మానం



గోదావరిఖని,జనంసాక్షి:తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎం.థామస్ రెడ్డి మంగళవారం కరీంనగర్ రీజియన్ కు విచ్చేసిన సందర్భంగా గోదావరిఖని డిపో నుంచి టీఎంయూ అధ్యక్షులు టిఆర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కూకట్ల శ్రీనివాస్,సీనియర్ నాయకులు, మాదాసు శ్రీనివాస్, ఎస్ఎల్.రావు, ఎస్ ఎన్.చారి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం థామస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.

చిగురుమామిడిని కరువు మండలంలో గుర్తించాలి

సీఎంకు విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి నవంబర్ 03 (జనంసాక్షి):ఎల్ నినో ప్రభావంతో కరీంనగర్ జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న చిగురుమామిడి మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, కరువు పరిస్థితుల కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ నేపథ్యంలో చిగురుమామిడి మండలానికి కూడా కరువు మండలాలుగా గుర్తించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి లేఖ రాసినట్లు తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఆయా మండలాల్లో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడిందని, రానున్న రోజుల్లో తాగునీటి సమస్యలు సైతం ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని మంత్రి తన లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఇప్పటికే రెండు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా గుర్తించారని, మిగిలిన ఐదు మండలాల్లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.చిగురుమామిడి మండలంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఈ రెండు మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తమ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ ఆయా మండలాలు, గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని తెలిపారు.ప్రజలు,రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ జిల్లా పరిధిలోని చిగురుమామిడి మండలాలను కరువు మండలాలుగా గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

సంత రోజు వచ్చిందంటే చాలు.. సిరికొండలో ట్రాఫిక్ నరకం

మెయిన్ చౌరస్తా నుంచి మార్కెట్ వరకు వాహనాల బారులు.. ప్రజల అవస్థలు పట్టని అధికారులు, ప్రజాప్రతినిధులు.. సమస్యకు పరిష్కారం చూపేదెవరు?



సిరికొండ నవంబర్ 03 జనం సాక్షి :సిరికొండ మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ప్రజలకు తలనొప్పిగా మారింది. ముఖ్యంగా మంగళవారం సంత వచ్చిందంటే చాలు.. మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు వాహనాల రద్దీతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. మెయిన్ చౌరస్తా నుంచి మార్కెట్ ప్రాంతం వరకు ఎక్కడ చూసినా వాహనాల బారులే దర్శనమిస్తున్నాయి. నిమిషాల ప్రయాణానికి కూడా గంటల సమయం పట్టే పరిస్థితి నెలకొంటోంది.సంతకు వస్తే సంతోషం లేదు.. ట్రాఫిక్‌లో చిక్కుకుంటే తప్పించుకునే దారి లేదు! ఇదీ మంగళవారం సిరికొండలో కనిపిస్తున్న పరిస్థితి. వ్యాపారులు, కొనుగోలు దారులు, గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు ఒకే రహదారిపై నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.ప్రతి మంగళవారం ఇదే తంతు కొనసాగుతున్నా సంబంధిత అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్య కళ్లముందే కనిపిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడా? ప్రజల ఇబ్బందులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా? అంటూ ప్రశ్నిస్తున్నారు.ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు.. అధికారులకు మాత్రం పట్టింపులేదా?సమస్య వచ్చినప్పుడు హడావుడి చేయడం కాదు.. ప్రతి మంగళవారం సంత రోజున ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలి. ప్రధాన కూడళ్ల వద్ద సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం కేటాయించాలి. అవసరమైతే బైపాస్ రోడ్డు నిర్మాణంపై కూడా దృష్టి సారించాలి.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మేల్కొని సిరికొండ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రజలు కోరేది హామీలు కాదు.. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి!

ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న



ముస్తాబాద్ నవంబర్ 03 (జనం సాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్నతో సందర్భంగా మాట్లాడుతూ. రైతులు పండించిన వర్షాకాలం పంటను గతంలో మాదిరిగానే ఎలాంటి ఆంక్షలు, షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని సైతం ఎలాంటి షరతులు విధించకుండా బేషరతుగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాకాలంలో కురిసిన వర్షాలతో గోదావరి జలాలను సముద్రం పాలు చేసి, ఇప్పుడు యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సూచించడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. గోదావరి జలాలను ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ పార్టీ చేసిన విజ్ఞప్తులను కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని, ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని ప్రజలు, రైతాంగం గమనించాలని అన్నారు. కూటిలో రాయి తీయనివారు ఏటిలో రాయి తీస్తామన్నట్లుగా డిల్లీలో ధర్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని 24 గంటల కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు, ఎల్లారెడ్డిపేట ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నరసయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాచమడుగు సంతోష్ రావు, చెవుల మల్లేశం యాదవ్, మెంగని మనోహర్, మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, మండల అధ్యక్షులు నవాజ్, రామలక్ష్మణపల్లె సర్పంచ్ ఎల్లయ్య, కోడే శ్రీనివాస్, సుంచు గణేష్, పల్లె సత్యం గౌడ్, మొర్రాయిపల్లె ఉపసర్పంచ్ పల్లె ఆనంద్, జహంగీర్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిపల్లెలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత



కమాన్ పూర్, నవంబర్ 03, (జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలం సిద్ధిపల్లె గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ లబ్ధిదారులైన మాటేటి అంజమ్మ, గాజుల మల్లక్క, నామని స్వరూప, ఓడ్నాల లత, మబ్బు రాజేశ్వరి లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ చేతుల మీదుగా మంగళవారం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జంజర్ల అమల, కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, వార్డు సభ్యులు కురుమ శిరీష, బిల్లా వెంకటేష్, కొలిపాక వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం శ్రీనివాస్, చిప్ప రాజకుమార్, కుచన రవి, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై ముదిమాణిక్యం సర్పంచ్ రమేష్ ఆగ్రహం

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కమిటీల ఇష్టారాజ్యం

సర్వసభ్య సమావేశంలో ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్ ఆగ్రహం





చిగురుమామిడి నవంబర్ 03(జనంసాక్షి):
ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపిక విషయంలో కమిటీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,స్థానిక సర్పంచులకు కనీస సమాచారం ఇవ్వకుండా అర్హులను ఎలా గుర్తిస్తారని,ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ లను ఇలా అగౌరవపరచడం సరైనది కాదని ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ చత్రునాయక్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు గ్రామ ప్రథమ పౌరుడిగా ఉన్న సర్పంచ్‌కు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా,సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.సర్పంచ్‌లుగా మాకు సమాచారం లేనప్పుడు ఇక మేము ఎందుకు..? ఈ పదవులు ఎందుకు..? అంటూ ఆయన సమావేశంలో తీవ్ర ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు.అధికారుల తీరును నిరసిస్తూ సభలో నిలదీశారు.ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న పరిస్థితులపై సర్పంచ్ రమేష్ స్పందిస్తూ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా చిగురుమామిడి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు.సర్పంచులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రత్యేక అధికారి తెలిపారు.ఈ మండల సర్వసభ్య సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,ఎంపీఓ కిరణ్ కుమార్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు

కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కొత్తపల్లి ఎస్ హెచ్ ఓ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను పట్టుకున్న ఎస్ఐ సాంబమూర్తిని హెచ్ సి హరి కేశవ్, పరశురాములు కానిస్టేబుల్ శ్రీనాథ్, వెంకటేష్, శ్రీనివాస్, శివ లను సిఐ అభినందించారు



కత్తిపోటు దాడిలో గాయపడిన ఉపసర్పంచ్‌ను పరామర్శించిన రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొట్ల కార్తీక్

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 03, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బొడ్డు రాజును పెయింటర్ శ్రీనివాస్ అకారణంగా కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే .. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొట్ల కార్తీక్ అశ్విని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రాజును పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

గొల్లపల్లి బస్టాండ్‌లో తృటిలో తప్పిన పెను ప్రమాదం

కదులుతున్న లారీలోంచి కిందపడిన భారీ జేసిబి... తప్పిన ప్రాణాపాయం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 03, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి బస్టాండ్‌ల పెను ప్రమాదం తృటిలో తప్పింది. మరమ్మతుల నిమిత్తం గొల్లపల్లి నుంచి హైదరాబాద్‌కు లారీలో తరలిస్తున్న భారీ జేసిబి లారీ కదులుతుండగానే ఒక్కసారిగా కిందపడింది. దీంతో అక్కడున్న వాహనదారులు, పాదచారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అదృష్టవశాత్తు జేసిబి పడిన సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పిల్చుకున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.



గర్రెపల్లిలో,ఖేతి బచావో భూసార కార్యక్రమం

సుల్తానాబాద్,నవంబర్ 03 (జనంసాక్షి) :



భూసార పరిరక్షణే ధ్యేయంగా వ్యవసాయ శాఖ వారు నిర్వహిస్తున్న ఖేతి బచావో భూసార పరిరక్షణ కార్యక్రమం మండలంలోని గర్రెపల్లి రైతు వేదిక లో రైతులకు అవగాహన కల్పించారు.మండల వ్యవసాయాధికారి పైడితల్లి మాట్లాడుతూ,భూసార పరిరక్షణ కొరకు మట్టి నమూనాను సేకరించి వ్యవసాయ శాఖ కు ఇచ్చినట్లయితే ల్యాబ్ కు పంపించి ఫలితాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గత సీజన్ లో సేకరించిన మట్టి నమూనా ఫలితాలను రైతులకు అందజేస్తూ, ఫలితాల ఆధారంగా సిఫారసు చేయబడిన ఎరువులు వాడాలని రైతులకు సూచించారు.తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్త డా. ఓదెల సంపత్ కార్యక్రమానికి హాజరై రైతులకు పలు సూచనలు చేశారు.(ఎల్నినో) విపత్తు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన మొక్కజొన్న,జొన్న అపరాల వంటి పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు.వరి కొయ్యకాలు కలబెట్టకుండా తిరిగి భూమిలో కలియ దున్నుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పైడితల్లి, గర్రెపల్లి ఏఈఓ ఆనందరావు రైతులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైన్ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కమిషనర్



సుల్తానాబాద్,నవంబర్ 03(జనంసాక్షి) :
మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు తాటిపల్లి భూపతి కిరాణం షాప్ లైన్లో అండర్ గ్రౌండ్ డ్రై జామ్ కావడంతో,మూడో వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ టి రమేష్ దృష్టికి తీసుకువెళ్లగా, మంగళవారం పరిశీలించి,శాశ్వత పరిష్కారం చేస్తామని తెలిపారు.

మండల పరిషత్ కార్యాలయాన్ని చేసిన సీఈవో

సుల్తానాబాద్,నవంబర్ 03(జనంసాక్షి) :



జిల్లా పరిషత్ సీఈవో కె.నరేందర్ మంగళవారం, సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి కార్యాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సిబ్బంది సకాలంలో కార్యాలయంకు హాజరుకావాలని ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం త్వరగా చేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడుతూ జలసిరి పనులు వేగవంతం చేయాలని ప్రతి ఇంటికి ఇంకుడు గుంత కట్టేలా ప్రోత్సహించాలని ప్రతి గ్రామంలో పంట కుంటలు నీటి కుంటల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ లేబర్ టార్గెట్ ప్రకారం రావాలని, జాబ్ కార్డు లేని వారు పనికి రావడానికి ఆసక్తి చూపేవారికి కొత్త జాబ్ కార్డులు వెంటనే జారీ చేయాలని, కొత్తగా మంజూరి అయిన వివో భవనాల పనులు ప్రారంభం త్వరగా ప్రారంభించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్ రావు,ఎంపీఓ,మౌనిక కార్యాలయ పర్యవేక్షకులు ఫక్రుద్దీన్,ఏపీవో మల్లీశ్వరి,ఉపాధి హామీ జె.ఈ రాజ్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.



గూడూరు గ్రామాల్లో
రీ-సర్వే క్షేత్రస్థాయి పరిశీలన

ముస్తాబాద్ నవంబర్ 3 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండలం రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా గూడూరు గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే పనులను రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీధర్ బాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడి, జరుగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎండి ఫారుక్, గూడూరు గ్రామా సర్పంచ్ చిట్టి సునీత డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, సిరిసిల్ల వెంకటాచారి, డిప్యూటీ తహసీల్దార్, గిర్దావర్లు , సర్వే సిబ్బంది పాల్గొన్నారు. రీ-సర్వే పనులను నాణ్యతతో, పారదర్శకంగా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

పట్టుబడిన బియ్యం బహిరంగ వేలం పాట

పిట్లం నవంబర్ 03 (జనం సాక్షి)

పిట్లం మండల పరిధిలో పట్టుబడిన 4.50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు తహసీలార్ మహేందర్ కుమార్ తెలిపారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యేస్ పాయింట్ (గోదాం) వద్ద వేలం పాట నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ వేలంలో ఆసక్తి గల వ్యాపారులు పాల్గొని బియ్యాన్ని కొనుగోలు చేయవచ్చని సూచించారు. వేలం పాటకు సంబంధించిన నిబంధనలు, ఇతర పూర్తి వివరాల కోసం పిట్లం తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని తహసీల్దార్ మహేందర్ కుమార్ కోరారు.



మత్తు పదార్థాలు లేని గ్రామంగా
చందనాపూర్ గ్రామ ప్రజల కీలక నిర్ణయం



రామగిరి, నవంబర్ 03, (జనంసాక్షి):

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామాన్ని మత్తు పదార్థాలు లేని ఆరోగ్యకరమైన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలు కీలక నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం గ్రామంలో యువత, మహిళలు, గ్రామ పెద్దలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో కొందరు మద్యానికి బానిసలై కుటుంబాల్లో గొడవలు, పనులకు వెళ్లకపోవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని, యువత గంజాయి, సిగరెట్లు, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామ ప్రజలు తీసుకున్న నిర్ణయాలు

- గ్రామంలోని బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేత.
- కిరాణా దుకాణాల్లో గుట్కా సిగరెట్లు, గంజాయి విక్రయాలపై నిషేధం.
- నిబంధనలు ఉల్లంఘించి విక్రయిస్తే రూ.10 వేల జరిమానాతో పాటు కఠిన చర్యలు.
- అక్రమ విక్రయాలపై సమాచారం ఇచ్చిన వారికి పంచాయతీ తరపున రూ.3 వేల ప్రోత్సాహక బహుమతి.

ఈ నిర్ణయం ప్రతి కుటుంబం, యువత భవిష్యత్తు కోసమేనని, గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ మంచి నిర్ణయానికి సహకరించిన సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ రజిత రామ్ చందర్ లను యువత శాలువాతో సన్మానించారు.

దేశాయిపల్లి లో మండల విద్యాధికారి శోభారాణి కు ఘనంగా సన్మానించారు
దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్

వీణవంక నవంబర్ 3 (జనంసాక్షి)



వీణవంక ఇండియా స్కూల్ లీడర్‌షిప్ అవార్డు ఇటీవల ఢిల్లీలో అందుకున్న వీణవంక మండల విద్యాధికారి ఎస్. శోభారాణికి దేశాయిపల్లి గ్రామంలో ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు. అనంతరం వీణవంక మండలంలోని దేశాయిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమంలో దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్ మండల విద్యాధికారి శోభారాణికి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగంలో విశేష సేవలందిస్తూ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకోవడం మండలానికే గర్వకారణమని పేర్కొన్నారు.వారు మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాక్షించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.రాజు,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పూదరి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు డి.తిరుమల,అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు చింతలపూడి రమాదేవి,గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

2 కోట్ల 25 లక్షల పనులు పూర్తి
40 లక్షలతో సిసి రోడ్ పనులు ప్రారంభం
కౌన్సిలర్ పెంటరి రాజు

మంథని, నవంబర్ 03, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ నుండి దహగం వారి మూల వరకు నూతన రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా రెండు కోట్ల 56 లక్షలతో డిపో ముందున్న గోదావరిఖని మెయిన్ రోడ్ నుండి చిల్డ్రన్స్ పార్క్ వరకు అలాగే రెడ్డి భవన్ నుండి ఎరుకల గూడెం మెయిన్ రోడ్డు వరకు 2 కోట్ల 25 లక్షలతో ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యంతో పనులు పూర్తయి అన్నారు. ప్రస్తుతం 40 లక్షలతో ప్రారంభమైన ఈ రోడ్డుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ద్వారా సుమారు 30 ఛాంబర్ లతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పూర్తి



నాణ్యతతో పనులు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని 10వ వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు తెలిపారు. రోడ్డు పనులను మున్సిపల్ ఏఈ మౌనిక, కాంట్రాక్టర్ శ్రీరామ్ పరిశీలించారు.



స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని తనిఖీ చేసిన డీఈఓ రాము

మల్యాల నవంబర్ 3 (జనంసాక్షి)

ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం మరియు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం మల్యాల మండలం రామన్నపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఎంఈఓ రాము ఆకస్మిక తనిఖీ చేశారు.ఎంఈఓ రాము మాట్లాడుతూ ఉపాధ్యాయులకు 2027 సంవత్సరంలో జరగబోయే పరాక్ పరీక్ష విధానాన్ని ఉపాధ్యాయులందరూ తెలుసుకొని సబ్జెక్టులు వారిగా ప్రశ్నలు తయారుచేసి విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.నవంబర్ నెలను హాజరునెలగా ప్రకటించబడినది కావున అందరు విద్యార్థులు 100 శాతం పాఠశాలకు వచ్చే విధంగా మరియు ఎఫ్ఎల్ఎన్ మిడ్లైన్ పరీక్షను సక్రమంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.సమావేశంలో ఎంఈఓ జయసింహ రావు,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు నాగేశ్వర్, మహిపాల్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరేణిలో గైర్హాజరు కారణంగా తొలగింపునకు గురైన వారి కేసుల పునఃపరిశీలనకు దరఖాస్తుల ఆహ్వానం
సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ

సద్వినియోగం చేసుకోవాలనుకునే డిస్మిస్డ్ ఉద్యోగులు తగిన ప్రొఫార్మాలో దరఖాస్తును పూర్తి చేసి, తాము చివరగా పనిచేసిన గని / డిపార్ట్‌మెంట్ అధిపతికి సమర్పించాలి. దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ 14.11.2026గా సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఏరియా జనరల్ మేనేజర్లు అర్హత కలిగిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, తదుపరి చర్యల నిమిత్తం నిర్దిష్ట తేదీలోగా సంబంధిత అధికారులకు పంపించాలని కోరింది. పూర్తి వివరాల కోసం సంబంధిత గనులు లేదా శాఖల అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది.

అభివృద్ధి పైలాన్ తొలగింపుపై నిరసన
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి అక్రమ అరెస్ట్

గోదావరిఖని, జనంసాక్షి :



బీఆర్ఎస్ పార్టీ హయాంలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా విడుదలైన నిధులకు నిదర్శనంగా లేబర్ కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పైలాన్ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు తొలగిస్తున్న వైఖరిని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తుగా, మాజీ మంత్రి కేటీఆర్ గారి చేతుల మీదుగా నెలకొల్పిన పైలాన్‌ను అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ హరీష్ రెడ్డి ఆందోళన చేపట్టారు. అభివృద్ధి పనులకు నిదర్శనంగా నిలిచిన కట్టడాన్ని తొలగించడం మున్సిపల్ అధికారుల అనాలోచిత చర్యగా ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా పైలాన్ తొలగింపు వ్యవహారంపై నిరసన వ్యక్తం చేసిన వ్యాళ్ల హరీష్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన చారిత్రక ఆనవాళ్లను తొలగించడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ నాయకులను అరెస్టు చేయడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి ఆనవాళ్లను చెరిపివేయాలనే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని పార్టీ శ్రేణులు స్పష్టం చేశాయి.

ఆనందోత్సాహాలతో డాక్టర్ మధు శేఖర్ జన్మదిన వేడుకలు

ఆర్మూర్,నవంబర్ 3(జనంసాక్షి):
ఆర్మూర్ పట్టణంలోని ఎం జె హాస్పిటల్ లో హాస్పిటల్ అధినేత,చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మధు శేఖర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆర్మూర్,బాల్కొండ నియోజకవర్గాల వివిధ పార్టీల నాయకులు,అన్ని వర్గాల ఆత్మీయులు,డాక్టర్ల బృందం హాజరై శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుక సందర్భంగా శాలువాతో సత్కరించి,పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.



పెర్కిట్,భీంగల్ ప్రజలకు ఉచిత ఓపీ సేవలు..
పుట్టిన ప్రాంతం భీంగల్ కావడంతో ఆయా ప్రాంత ప్రజలకు ఉచిత ఓపీ సేవలు అందిస్తామని మరోసారి డాక్టర్ మధు శేఖర్ జన్మదిన సందర్భంగా వెల్లడించారు. అదేవిధంగా 30 సంవత్సరాలుగా ఆదరిస్తున్న పెర్కిట్ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఓపి ఫీజు లేకుండా ఉచిత సేవలు అందిస్తామని ప్రకటించారు.ఏలాంటి ఆపరేషన్లు ఎంజె హాస్పిటల్లో జరిగిన ఆపరేషన్ లో రాయితీలు ఉంటాయని చెప్పారు.రానున్న రోజుల్లో ఎలినినో ప్రభావంతో రైతులకు ఇక్కట్లు ఏర్పడి కరువు పరిస్థితి ఏర్పడుతుందని నివేదికలు చెబుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పరిసర ప్రాంత రైతు కుటుంబాలకు కరువు పరిస్థితి ముగిసే వరకు ఉచిత ఓపీ సేవలు, ఎలాంటి ఆపరేషన్ జరిగిన 50 శాతం రాయితీలు ఉంటాయన్నారు.కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు కేవలం వారి మందులు,మత్తు డాక్టర్ ఫీజు చెల్లిస్తే ఆపరేషన్ చార్జీలు లేకుండా బ్రతికున్నంత వరకు ఉచితంగా చేస్తానని ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు.

మూడు తరాల ప్రజల ప్రేమకు కృతజ్ఞుడిని..
వయసు పెరుగుతూనే నాలో బాధ్యతను సేవ చేయాలన్న తపనను గుర్తు చేస్తున్న ప్రజలకు, మూడు తరాలుగా ఆశీర్వదిస్తున్న ప్రజల ప్రేమకు కృతజ్ఞుడిని అని డాక్టర్ మధు శేఖర్ బాగోద్వేగం అయ్యారు.డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్న, సామాజిక సేవలో నా వెంటే నడుస్తున్న కుటుంబ సభ్యులకు,నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానన్నారు.కుల మత రాజకీయాలకు అతీతంగా సోషల్ మీడియా వేదికగా,దూర ప్రాంతాల వారు వాట్సప్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్

భిక్కనూరు నవంబర్ 03 (జనంసాక్షి):
భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నేషనల్ హ్యూమన్ రేట్స్ అండ్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ మంగళవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ.యం రాజేష్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత, సమాజంలో ఎవరైనా అన్యాయానికి గురైనప్పుడు వారికి అండగా నిలవడం, వారి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, చట్టపరమైన పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎస్పీ సూచనలపై స్పందించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ అవినీతి నిర్మూలన, బాధితులకు అండగా నిలవడం, ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎస్పీ రాజేష్ చంద్ర అందించిన సూచనలు తమ సంస్థకు ఎంతో ప్రోత్సాహానిస్తాయని, వాటిని మార్గదర్శకంగా తీసుకొని భవిష్యత్తులో మరిన్ని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మానవ హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను నెరవేరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.



ఇందుర్తి రైతువేదికలో ఘనంగా ఖేత్ బచావో అభియాన్

రైతుల సంక్షేమం,భూముల పరిరక్షణే లక్ష్యంగా ఖేత్ బచావో అభియాన్..

సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్

చిగురుమామిడి నవంబర్ 03 (జనంసాక్షి):
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి రైతు వేదికలో రైతుల సంక్షేమం,వ్యవసాయ భూముల పరిరక్షణే లక్ష్యంగా "ఖేత్ బచావో అభియాన్"కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ మాట్లాడుతూ రసాయనాల వినియోగాన్ని తగ్గించి,నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పర్యావరణహితమైన స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రైతులకు పిలుపునిచ్చారు.కేవీకే జమ్మికుంట శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల నీటి లభ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, రైతులు తక్కువ నీటితో పండించే కూరగాయల సాగు వైపు మొగ్గు చూపాలని సూచించారు.ఏడీఏ ఎన్.శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,సర్పంచ్ చింతపుల రవీందర్ లు మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తాటిపెల్లి పున్నం చందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు,ఏఈఓలు సతీష్, ప్రణయ్,స్థానిక రైతులు పాల్గొన్నారు.



ఒకేషనల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

బోధన్, నవంబర్ 3 (జనంసాక్షి) :
ఒకేషనల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం సాలూర తాసిల్దార్ కు ఓకేషనల్ ఉపాధ్యాయులు వినతిపత్రం అందించారు. ఒకేషనల్ ఉపాధ్యాయులకు ఎనిమిది నెలల నుండి జీతభత్యాలు లేక ఆర్థిక ఇబ్బందులతో గురవుతూ అవస్థ పడుతున్నటువంటి సందర్భంగా తక్షణమే ఎమ్మార్వో నుండి కలెక్టర్ గారు స్పందించి ప్రభుత్వానికి నివేదిని ఇచ్చి తక్షణమే జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు రాష్ట్రంలో 2000 మంది ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు స్కూళ్లలో. సోషల్ వెల్ఫే ర్, కేజీబీవీలో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు కాబట్టి తక్షణమే జీతాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయులు మేడి రవి, అక్షయ్, జాదవ్ సాయి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర సహాయక శాఖ మంత్రిని సన్మానించిన బీజేపీ నాయకులు

ఆర్మూర్, నవంబర్ 3 (జనంసాక్షి):
బిజెపి ఆధ్వర్యంలో నిర్మల్ లో నిర్వహించే పాదయాత్రకు కేంద్ర సహాయక శాఖ మంత్రి బండి సంజయ్,ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి,పాయల్ శంకర్ వెళ్తున్న క్రమంలో మామిడిపల్లి బైపాస్ రోడ్డు వద్ద ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి నాయకులు స్వాగతించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, మాజీ సర్వ సమాజ్ అధ్యక్షుడు సీనియర్ బిజెపి నాయకులు ఆకుల రాజు, వార్డు కౌన్సిలర్ బొట్టు రాజు, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ ఉదయ్ గౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

చీరతో ఊరి వేసుకొని వృద్ధురాలు ఆత్మహత్య

ఇల్లంతకుంట నవంబర్ 04(జనంసాక్షి)
ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన కళ్యాడపు హనుమవ్వ (85) ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందింది. పోలీసుల వివరాల ప్రకారం.. హనుమవ్వ గత కొన్ని రోజులుగా ఆస్తమా, వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. నవంబర్ 2న తన కుమార్తె ఆదిలక్ష్మి (తంగళ్లపల్లి) తో ఫోన్‌లో మాట్లాడుతూ అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపింది. అదే రోజు రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఉరివేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం చుట్టుపక్కల వారు గుర్తించి కుమార్తెకు సమాచారం అందించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎరాజ్ పల్లి భూభారతి రీ సర్వేలో పాల్గొన్న బోధన్ ఆర్డివో విజయ కమారి

బోధన్, నవంబర్ 3 (జనంసాక్షి) :
బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో మంగళవారం జరిగిన భూభారతి రీ సర్వేలో ఆర్డిఓ విజయకుమారి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి రీ సర్వే కార్యక్రమం గురించి, అమలుపరుస్తున్న శాటిలైట్ సర్వే గురించి, అధునాతన కర్ణ్ రోవర్ సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు ఆర్డీవో విజయ కుమారి వివరించారు. సర్వే జరిగే పద్ధతి, సర్వే తరువాత నమోదు అయ్యే అభ్యర్థనలు, మొదలగు వివరాలను, భూ భారతి చట్టం లో పొందుపరిచిన విధంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవిదాస్ గౌడ్, సహకార సంఘం చైర్మన్ సూరే? రవి, మండల తాసిల్దార్ విటల్, ఏడి సర్వే, ల్యాండ్ రికార్డ్ అధికారి, ఏడిఏ శ్రీనివాస్, మండల సర్వేయర్, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

◆ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి
◆మండల అధికారులకు వినతిపత్రాలు అందజేత

శంకరపట్నం నవంబర్ 3 జనంసాక్షి:
తెలంగాణ మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎంఎస్-జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో అనిత, మండల విద్యాధికారి లక్ష్మీనారాయణలను కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలు వ్యక్తిగత అంశాలు మాత్రమే కాదని, రాష్ట్ర విద్యావ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన కీలకమైన అంశాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు న్యాయమైన సర్వీస్ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత, పదోన్నతులు కల్పిస్తే విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని మండల అధికారులను కోరారు. తెలంగాణ మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి తీసుకురావాలని, ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉద్యోగులందరికీ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) వర్తింపజేయడంతోపాటు, జీవో 317 మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.



అలాగే ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసి అర్హులైన పీజీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, ప్రిన్సిపాల్ పోస్టులను సైతం పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. హిందీ పీజీటీ పోస్టులను మంజూరు చేసి అర్హులైన హిందీ టీజీటీలకు పదోన్నతి అవకాశాలు కల్పించాలని, బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియ చేపట్టి ప్రతి మోడల్ స్కూల్‌కు ఒక రెగ్యులర్ జూనియర్ అసిస్టెంట్‌ను నియమించాలని కోరారు. టీజీటీ, పీజీటీ సైన్స్ ఉపాధ్యాయులపై ఉన్న అదనపు పని భారాన్ని తగ్గించేందుకు అవసరమైన పోస్టులను మంజూరు చేయాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గంటల ప్రాతిపదికన పనిచేస్తున్న ఉపాధ్యాయులకు (హెచ్‌బీటీ) నెలకు కనీసం రూ. 35 వేల వేతనం చెల్లించడంతోపాటు ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు అందించాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎంఎస్-జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్-జేఏసీ నాయకులు, ఉపాధ్యాయులు డాక్టర్ మహేందర్ కట్కూరి, సతీష్ కుమార్, శివశంకర్, రమణారెడ్డి, నాగమణి, ఎస్.రజిత, స్వప్న, అనిత, జ్యోతి, రాధా, కంప్యూటర్ ఆపరేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మన్ పల్లిలో ఘనంగా బోనాల పండుగ

బోధన్, నవంబర్ 3 (జనంసాక్షి) :
సాలూర మండలం కుమ్మన్ పల్లి గ్రామంలో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాలను గత 40 సంవత్సరాల నుండి పాడిపంటలు పండాలని గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని గ్రామ దేవతలకు అన్ని కులాలకు సంబంధించిన వారు కులానికి ఒక దేవుడు చొప్పున బోనాలతో వెళ్లి పూజించి మొక్కులను చెల్లించుకుంటారు. ప్రతి సంవత్సరం దసరా తర్వాత ఈ యొక్క పండగను ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి, విడీసీ ప్రెసిడెంట్ తోకల అంజయ్య, పి డి సి సెక్రటరీ కుమ్మరి పోశెట్టి, గ్రామ పెద్ద పటేల్ హనుమంతరావు, గ్రామ పెద్దకాపు రాహుల్ రెడ్డి, ఉప సర్పంచ్ కంగన్ కృష్ణ, ఉషం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోర్వ గంగాధర్, మాజీ ఎంపీటీసీ గంగన్ ప్రభాకర్, మాజీ విడిసి చైర్మన్ బోర్ర సుభాష్ రెడ్డి, ఆకుల లింగారం, ఉష గంగారెడ్డి, ఉషం సంజీవరెడ్డి, ఆలయ పూజారి మనోహర్ జోషి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





మండలంలోని అర్ధరాత్రి పేకాట స్థావరాలపై దాడి

పిట్లం నవంబర్ 03 (జనం సాక్షి)
పిట్లం మండల పరిధిలోని అక్రమ కార్యకలాపాలపై నిఘా పెంచిన పోలీసులు పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు చిన్న కొడపుగల్,గౌరారం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న స్థావరాలపై స్థానిక ఎస్ ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 37,680/- రూపాయలు 4 బైక్స్ 7 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ పేకాట ఇతర అసాంఘిక, కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నిరంతరం అసాంఘిక కార్యక్రమాలపై నిఘా కొనసాగిస్తామని ఎస్ ఐ ఆంజనేయులు తెలిపారు.




మాధవ్ నగర్ ఆర్ఓబీకి రూ.101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతి

◆రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అదనపు నిధుల మంజూరుకు నిరంతర పోరాటం ఫలించింది
◆సహకరించిన మంత్రులు భట్టి, కోమటిరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ అర్వింద్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 జనంసాక్షి:
నిజామాబాద్ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మాధవ్ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిచ్‌పల్లి–నిజామాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ నంబర్ 193 వద్ద నాలుగు వరుసల ఆర్ఓబీ నిర్మాణానికి రూ. 101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ నవంబర్ 2, 2026న ఉ.నా.ఖీబి.జెనీ.568 జారీ చేసింది. గతంలో రూ. 93.12 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 101.80 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా అదనపు నిధుల అనుమతులకు మార్గం సుగమమైంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి గత రెండేళ్లుగా అదనపు నిధుల మంజూరు, సవరించిన అంచనాలకు సంబంధించిన పరిపాలనా అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో నిర్మాణ పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగలేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు విజ్ఞప్తులు చేశారు. గతంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కూడా కలిసి అదనపు నిధుల అవసరాన్ని వివరించారు. వెంటనే స్పందించిన కోమటిరెడ్డి ఫైల్ ని క్లియర్ చేసి ఆర్థిక శాఖకి పంపారు. ఆర్థిక శాఖలో రెండేళ్లుగా ఫైల్ క్లియర్ కాకపోవడంతో ప్రజల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు అక్టోబర్ 27న మాధవ్ నగర్ ఆర్ఓబీ వద్ద ఎంపీ అర్వింద్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఓబీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలంటూ ఎంపీ స్వయంగా భిక్షాటన కార్యక్రమం చేపట్టి ప్రజలు, నాయకులు, వాహనదారుల నుంచి విరాళాలు సేకరించారు. ప్రజల సమస్య పరిష్కారం కోసం ప్రజాప్రతినిధిగా తాను ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధమనే సందేశాన్ని ఈ వినూత్న నిరసన ద్వారా తెలియజేశారు. అనంతరం అక్టోబర్ 29న హైదరాబాద్ లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి మాధవ్ నగర్ ఆర్ఓబీకి సంబంధించిన రూ. 8.68 కోట్ల అదనపు నిధులకు ఆర్థిక, పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ఎంపీ అర్వింద్ విజ్ఞప్తి చేశారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎంపీ తెలిపారు. అక్టోబర్ 31న నిజామాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో కూడా మాధవ్ నగర్, అర్సపల్లి ఆర్ఓబీ నిర్మాణాల పురోగతిని ఎంపీ సమీక్షించారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నిస్తూ, నిర్దేశిత మైలురాళ్ల ప్రకారం పనులు వేగవంతం చేసి రానున్న నాలుగైదు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ వరుస ప్రయత్నాలు, రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు, ప్రజా నిరసనల నేపథ్యంలో నవంబర్ 2న ప్రభుత్వం సవరించిన పరిపాలనా అనుమతులు జారీ చేయడం సంతోషకరమైన పరిణామమని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. దీనికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి ఎంపీ అర్వింద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతర కృషి
మాధవ్ నగర్ ఆర్ఓబీ పూర్తయితే నిజామాబాద్



Dated: 01.11.2025
Read the following:-
1. G.O.Rt.No.18, TR&B (R.I) Dept., Dated 21.02.2022.
2. From the Engineer-in-Chief (R&B), LWE & RSW., Lr.No.29513/EE/DEE/AEE-2/RSW/2024, Dated:22.10.2024.
*****
ORDER:
In the circumstances reported by the Engineer-in-Chief (R&B), LWE & RSW, Hyderabad in the letter 2nd read above, and after careful examination of the matter, Government hereby accord Revised Administrative Sanction for an amount of **Rs.101.80 Crore** against the original sanctioned amount of **Rs.93.12 Crore** vide G.O. 1st read above, for the work "Construction of Four Lane ROB in lieu of LC No.193 at Rly.Km.465/5-6 between Ditchpally-Nizamabad stations in Nizamabad District", to complete the work in all aspects.
2. The expenditure sanctioned in Para-1 above shall be debited to Head of Account 5054 –Capital Outlay on Roads and Bridges, 80 – General-MH–001–Direction and Administration GH–25–Normal State Plan SH(06)–Construction of roads and Bridges under Railway Safety works 530–Major Works 531 – Other Expenditure.
3. The Chief Engineer (R&B), LWE& RSW, Hyderabad shall take necessary action in the matter accordingly.
4. This order issues with the concurrence of Finance (EBS.X) Department vide their U.O.No.3173356/287/A1/EBS.X/2025, Dated:13.11.2025.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
Dr. K.ILAMBARITHI
SECRETARY TO GOVERNMENT
To
The Chief Engineer (R&B), LWE & RSW, Hyderabad

నగరంతో పాటు డిచ్‌పల్లి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర వైద్య సేవల కోసం ప్రయాణించే వారికి ఎంతో ఉపశమనం కలుగుతుందని ఎంపీ తెలిపారు. ప్రభుత్వం సవరించిన అనుమతులు మంజూరు చేసిన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ఇకపై ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని, నిర్దిష్ట గడువులోగా ఆర్ఓబీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ కోరారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టును

పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ నాగినేని

మంథని, నవంబర్ 03(జనంసాక్షి) :

ఇటీవల రామగిరి మండలంలోని పన్నూరు వద్ద పంది అడ్డం రావడంతో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ముత్తారం మండలంలోని సీనియర్ జర్నలిస్టు కుమార్ స్వామి, కరీంనగర్ లో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ముత్తారం లో తన ఇంటి వద్దే చికిత్స పొందుతున్నాడు. జర్నలిస్టు కుమార్ ను మంగళవారం ముత్తారంమాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు ఇంటికి వేళ్లి పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కుమార్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జర్నలిస్టు కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సమయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తా మని నాగినేని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పీఏసీఎస్ డైరెక్టర్ బొల్నేని బుచ్చంరావు తదితరులు ఉన్నారు.

సర్వసభ్య సమావేశాన్ని నిరసిస్తూ బీజేపీ వినతిపత్రం

ప్రజా సమస్యల పరిష్కారానికి డిమాండ్



సైదాపూర్ నవంబర్ 3 (జనంసాక్షి)

సైదాపూర్ మండలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని నిరసిస్తూ, మండలంలోని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ నాయకులు మండల స్పెషల్ అధికారి డిపిఓ కు వినతిపత్రం అందించారు సైదాపూర్ మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని, ఎన్నికల హామీ మేరకు పాత పెన్షన్ల పెంపు, కొత్త పెన్షన్ల మంజూరు చేపట్టాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారంతో పాటు రూ.1,00,116 అందించాలని భాజపా మండల అధ్యక్షులు దెంచనాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.అలాగే ఇందిరమ్మ ఇళ్లను నిజమైన అర్హులకే కేటాయించాలని, వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగు చేసే రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించి గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా కార్యవర్గ సభ్యులు అయిలేని మధుమోహన్ రెడ్డి కోరారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి హామీలను అమలు చేయాలని బీజేపీ మండల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఎస్ సి మోర్చా మండల అధ్యక్షులు, బీజేవైఎం జిల్లా నాయకులు మండల నాయకులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు డిమాండ్ చేశారు.

ఆర్టీసీ సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

బోధన్ డిపో మేనేజర్ బి విశ్వనాథ్

బోధన్, నవంబర్ 3 (జనంసాక్షి) :



ఆర్టీసీ సమాచారాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఇందుకు 9849500725 నంబర్ కు ఫోన్ చేసి ఆర్టీసీలో ప్రయాణం చేయుటకు కావలసిన సమాచారాన్ని తెలుసు కొనుటకు పైన తెలుపబడిన నంబర్ కు ఫోన్ చేసి పూర్తి సమాచారంను తెలుసుకోవాలని బోధన్ డిపో మేనేజర్ బి విశ్వనాథ్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని ఆర్టీసీలో ప్రయాణించడంతోపాటు ఆర్టీసీకి సహకరించ గలన్నారు. ఈ నంబర్ ఉదయం 5:00 గంటల నుండి సాయంత్రం 10:00 గంటల వరకు అందుబాటులో ఉంటుంది కాబట్టి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని బి విశ్వనాథ్ కోరారు.



ఎస్సీ కమ్యూనిటీ భవనం మంజూరు

చేయాలని ఎమ్మెల్యేకు వినతి

త్వరలోనే మంజూరుకు చర్యలు

తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ

బోయినపల్లి నవంబర్ 03 (జనం సాక్షి)

బోయిన్ పల్లి మండలంలోని కోరెం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరుతూ గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులు చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సానుకూలంగా స్పందించి, కోరెం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి త్వరలోనే మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ అక్కెనపల్లి ఉపేందర్, కాంగ్రెస్ నాయకుడు కొలుపుల ప్రవీణ్, కోరెం గ్రామ ఎస్సీ కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

వీఓఏ లకు లఖ్ పతీ దీదీపై రెండు రోజుల శిక్షణ



కమాన్ పూర్, నవంబర్ 03, (జనంసాక్షి) :

కమాన్ పూర్, మంథని మండలాల గ్రామ సమాఖ్య సహాయకులకు లఖ్ పతీ దీదీ కార్యక్రమంపై మండల కేంద్రంలోని ఆదివారాహా సమైక్య కార్యాలయం రెండు రోజుల శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కళాందని హాజరై పలు సూచనలు చేశారు. ప్రతి మహిళను లక్షాధికారిగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా అంతర్జాలంలో నమోదు, సభ్యుల వ్యక్తిగత వివరాలు, గుర్తింపు ధృవీకరణ, సంఘాల, గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలను ప్రతి నెలా ఎలా నమోదు చేయాలో వివరించారు. అలాగే పొదుపు సంఘం, శ్రీనిధి, గ్రామ సంఘాల ద్వారా మహిళలకు రుణాలు ఇప్పించి కిరాణా దుకాణం, బట్టల దుకాణం, దర్జీ పని వంటి జీవనోపాధి వ్యాపారాలు చేయించి లక్షాధికారులుగా ఎలా ఎదిగేలా చేయాలనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మ, ఐకేపీ సీసీ లు శ్రీనివాస్, భిక్షపతి, మల్లయ్య, ఆపరేటర్లు అనిల్, రమణి, రెండు మండలాల సహాయకులు పాల్గొన్నారు.

మృతుడి భార్యకు భీమా చెక్కు

మల్యాల నవంబర్ 3 (జనం సాక్షి)

మల్యాల మండలంలోని మనాల గ్రామంకు చెందిన సిలివేరు కిషన్ అనారోగ్యం కారణంగా మృతి చెందగా నామిని మృతుని భార్య సిలివేరు శ్యామలకు 2 లక్ష లరూ ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా చెక్కు ను కేడీసీసీ బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్ మరియు ఉప సర్పంచ్ తిరుపతి మంగళవారం గ్రామ పంచాయతీ హనుమాన్ చౌరస్తాలో అందజేశారు.కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్ లు వెంకటేష్, రమేష్,విజయ్, బ్యాంకు సిబ్బంది మరియు డైరెక్టర్లు గ్రామ ప్రజలు



రాజాపూర్ ప్రజలకు అండగా ఉంటా

నష్టం జరిగితే సహించేది లేదు..!

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ భరోసా

రామగిరి, నవంబర్ 03, (జనంసాక్షి) :

సింగరేణి ప్రభావిత గ్రామమైన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని రాజాపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాన్ని సందర్శించి ప్రజల ఇబ్బందులను స్వయంగా పరిశీలించాలని కోరుతూ తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. రాజాపూర్ ప్రజలకు సింగరేణి, రెవెన్యూ అధికారులు, కలెక్టర్, మంత్రి వల్ల ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని, బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో సింగరేణి సీఎండీతో మాట్లాడి పలు ప్రభావిత గ్రామాల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. మూడు సంవత్సరాలుగా రాజాపూర్ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీఎచ్, ఆర్పీఎన్ పేరుతో ఇళ్లను రెండు వర్గాలుగా విభజించి పరిహారం విషయంలో అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సింగరేణి బ్లాస్టింగ్‌ల వల్ల దుమ్ము, ధూళితో పాటు భారీ శబ్దాలకు ఇళ్లు దెబ్బతింటున్నాయని, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. గ్రామాన్ని సందర్శించి తమ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి న్యాయం చేయాలని పుట్ట మధూకర్‌ను రాజాపూర్ ప్రజలు కోరారు.



కేజీ టు పీజీ ఆవరణలో పోషకాహారంపై అవగాహన

పిల్లల ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యం: సర్పంచ్ పద్మ నర్సా గౌడ్

గంభీరావుపేట, నవంబర్ 3, జనం సాక్షి:

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో సెక్టార్-1, 2 అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, పిల్లల బరువుల నమోదు కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్ మాట్లాడుతూ, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నారులకు సమతుల ఆహారం అందించడం ద్వారా వారు ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడవచ్చని పేర్కొన్నారు.అంగన్వాడీ సూపర్‌వైజర్ కలావతి మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.స్పెషల్ ఆఫీసర్ హనుమంతు నాయక్, ఎంపీఓ శ్రీనివాస్, ఆశా కార్యకర్తల సూపర్‌వైజర్ సీతా మహాలక్ష్మి తదితరులు పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ప్రమీల, లహరి, జ్యోతి, విజయ, సుజాత, స్వరూప, అంగన్వాడీ టీచర్లు సౌజన్య, రేఖ, శ్రావణి, ప్రశాంతి, రాధ, భాగ్య, మంజుల, మమత, రాజమణి, శోభ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్రకు ఘన స్వాగతం

◆వెంకట్రావుపల్లి, గొల్లపల్లిలో పూలమాలలతో సన్మానం..

◆యాత్రకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం



ఇల్లంతకుంట, నవంబర్ 3 (జనంసాక్షి):
కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చి రైతులకు సాగునీరు అందించాలని, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు త్వరగా పూర్తి చేసి కన్నెపల్లి పంపులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర ఐదో రోజు ఇల్లంతకుంట మండలంలో కొనసాగింది. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. యాత్రలో పాల్గొన్న నాయకులకు పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు. రైతుల సాగునీటి సమస్యల పరిష్కారం కోసం వందల కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమని పేర్కొంటూ మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేసి ఆతిథ్యం అందించారు. అనంతరం యాత్ర అనంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్టు వైపు కొనసాగింది. మార్గమధ్యంలోని గొల్లపల్లి, వెంకట్రావుపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికి పూలమాలలతో సన్మానించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యాత్ర నిర్వాహకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్ని పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో వినియోగించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు త్వరగా పూర్తి చేసి గోదావరి జలాలను ఎత్తిపోయాలని కోరారు. రైతుల ప్రయోజనాల కోసం చేపట్టిన ఈ యాత్రకు గ్రామగ్రామాన ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ తమకు మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని, తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు కొండపోచమ్మ సాగర్ వరకు యాత్ర కొనసాగిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సావనపల్లి అనిల్ కుమార్, ఎండ్ర చందన్, రడం ప్రవీణ్,పాల్గొన్నారు.

సీఎస్ఆర్ చొరవతో మూడు నెలల బ్యూటీషియన్

శిక్షణా కార్యక్రమం ముగింపు

వేడుకను నిర్వహించిన ఎన్‌టిపిసి

రామగుండం అండ్ తెలంగాణ మహిళా సాధికారత



గోదావరిఖని, జనంసాక్షి :
నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో కొనసాగిస్తున్న సీఎస్ఆర్ కార్యక్రమాలలో భాగంగా, ఎన్‌టిపిసి రామగుండం, దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) సహకారంతో, సాయి సేవా సమితి సమాపంలోని వీటీ సెంటర్‌లో మంగళవారం మూడు నెలల బ్యూటీషియన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు తజీన్ జావేద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, స్థిరమైన జీవనోపాధిని ఏర్పరచుకోవడానికి, ఆదాయాన్ని సంపాదించుకోవడానికి, వారి సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శిక్షణార్థులను ప్రోత్సహించారు. మహిళల ఉపాధి సామర్థ్యాన్ని, స్వావలంబనను బలోపేతం చేయడానికి, సీఎస్ఆర్ మరియు డీఎంఎస్ కలిసి ఉన్నత స్థాయి శిక్షణా కార్యక్రమాలతో సహా ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తాయని ఆమె నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎంఎస్ సీనియర్ సభ్యులు, శిక్షణార్థులు, సీఎస్ఆర్ బృంద సభ్యులు పాల్గొన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, పొందిన నైపుణ్యాలను ఉపయోగించి ఉజ్వలమైన, మరింత స్వతంత్రమైన భవిష్యత్తును నిర్మించుకునేలా వారు పాల్గొన్నవారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం, నైపుణ్య ఆధారిత చర్యల ద్వారా సమ్మిళిత సమాజ అభివృద్ధి, మహిళా సాధికారత, సుస్థిర జీవనోపాధి కల్పన పట్ల ఎన్‌టిపిసి రామగుండం నిరంతర నిబద్ధతను పనిచేస్తోంది.

సిద్ధిపల్లె లో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత



కమాన్ పూర్, నవంబర్ 03, (జనంసాక్షి):
పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలం సిద్ధిపల్లె గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ లబ్ధిదారులైన మాటేటి అంజమ్మ, గాజుల మల్లక్క, నామని స్వరూప, ఓద్నాల లత, మబ్బు రాజేశ్వరి లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ చేతుల మీదుగా మంగళవారం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జంజర్ల అమల, కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, వార్డు సభ్యులు కురుమ శిరీష, బిల్లా వెంకటేష్, కొలిపాక వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం శ్రీనివాస్, చిప్ప రాజకుమార్, కుచన రవి, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నూతన తహసీల్దార్ కోటేశ్వర్ రావు ని కలిసిన రాణాపూర్ సర్పంచ్ ఇటుకల స్రవంతి

కమాన్ పూర్ , నవంబర్ 03, (జనంసాక్షి) :
ఇటీవల నూతనంగా నియమితులైన పాలకుర్తి మండల తహసీల్దార్ కోటేశ్వర్ రావు ని కార్మిక నాయకులు, కన్నాల సింగిల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి తో కలసి రాణాపూర్ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి కమాన్ పూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేసి డైనమిక్ ఆఫీసర్ గా పేరు తెచ్చుకున్న కోటేశ్వర రావు మండల తహసీల్దార్ గా రావడం చాలా సంతోషకర విషయం అని తెలిపారు. వారి వెంట వార్డు సభ్యులు నంది సురేష్, సంటి సతీష్ , అంబటి ఉదయ్, బొంగోని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వెల్జీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట నవంబర్ 3 (జనంసాక్షి):
ఇల్లంతకుంట మండలం వెల్జీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఉట్కూరు వెంకటరమణారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా వెంకటేశం, సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, ఏపీఎం కుమారస్వామి, రామచంద్రారెడ్డి, వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, సంగెం ముత్తవ్వ, వెలిచాల భారతి, శ్రీనివాస్, వేములవాడ భారతి, రాజేశం, పాలకేంద్రం చైర్మన్ మూల బాల్ రెడ్డి, వీఓ అధ్యక్షురాలు ఓరెం రూప, భార్గవ్ రెడ్డి, సీఏ కంకణాల కరుణ, హమాలీ సంఘం అధ్యక్షుడు ఏనుగుల ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బొల్లారం పరశురాములు, వేములవాడ రమణాచారి, గుండ శ్రీనివాస్, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





వెల్జీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట నవంబర్ 3 (జనంసాక్షి):
ఇల్లంతకుంట మండలం వెల్జీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఉట్కూరు వెంకటరమణారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా వెంకటేశం, సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, ఏపీఎం కుమారస్వామి, రామచంద్రారెడ్డి, వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, సంగెం ముత్తవ్వ, వెలిచాల భారతి, శ్రీనివాస్, వేములవాడ భారతి, రాజేశం, పాలకేంద్రం చైర్మన్ మూల బాల్ రెడ్డి, వీఓ అధ్యక్షురాలు ఓరెం రూప, భార్గవ్ రెడ్డి, సీఏ కంకణాల కరుణ, హమాలీ సంఘం అధ్యక్షుడు ఏనుగుల ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బొల్లారం పరశురాములు, వేములవాడ రమణాచారి, గుండ శ్రీనివాస్, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.